క్లుప్తంగా...

నాగారం, దమ్మాయిగూడలో సుపరిపాలన దినోత్సవం

కీసర: తెలంగాణరాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో తెలంగాణ సుపరిపాలన దినోత్సవ వేడుకలు జరిగాయి. ఛైర్మెన్లు కౌకుట్ల చంద్రారెడ్డి, ప్రణీతా గౌడ్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్లు వాణీరెడ్డి, స్వామి, వైస్‌చైర్మెన్లు బండారిమల్లేష్‌యాదవ్, మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లిలో..



ప్రభుత్వ సుపరిపాలన వివరిస్తున్న మున్సిపల్ కమీషనర్ రాములు

మేడ్చల్ రూరల్: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన విభాగాలను పునర్విభజించి ప్రజలకు చేరువైన తీరు, జిల్లాల పెంపుతో ప్రజలకు సౌకర్యంతంగా పాలన అందిస్తున్న తీరును మున్సిపల్ కమీషనర్ రాములు, చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డిలు వివరించారు. వైస్ చైర్మెన్ ప్రభాకర్, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, మల్లిఖార్జున్ ముదిరాజ్, బాలరాజ్, నాయకులు,సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఉన్న చేతి బోరును తొలగించాలి



మేడ్చల్: అత్వెల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో నిరుపయోగంగా ఉన్న చేతి బోరును తొలగించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. కాలనీలో ఇళ్ళ మధ్యలో గతంలో మంచినీటి వసతి కోసం ఏర్పాటు చేసిన హ్యాండ్ బోరును ఏర్పాటు చేయగా ప్రస్తుతం అది నిరుపయోగంగా ఉందని దానిని తొలగించి ఇబ్బందులను తీర్చాలని కోరుతన్నారు.

ఆర్ఆర్ఆర్ సెంటర్ ప్రారంభం



సెంటర్‌ను ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ దీపికరెడ్డి

మేడ్చల్: పట్టణంలోని 11వ వార్డులో ఆర్‌ఆర్‌ఆర్(రెడ్యూజ్,రీయూజ్, రీ సైకిల్ సెంటర్)ను చైర్ పర్సన్ దీపికనర్సింహ్మారెడ్డి కౌన్సిలర్ సుహాసిని తో కలిసి ప్రారంభించారు. మేరి లైఫ్, మేరి స్వచ్ఛ షహర్‌లో భాగంగా వార్డులో ఏర్పాటు చేసిన సెంటర్‌ను ప్రారంభించారు. చెక్క వస్తువులు,సామగ్రి, బట్టలు,పుస్తకాలు ఇతర వినియోగించని సామాగ్రి ఉన్న వారు సెంటర్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్పీలు ,బీఆర్ఎస్ నాయకులు రవిందర్ వివిధ వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి సుతారిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన కట్టమైసమ్మ ఆలయానికి మేడ్చల్ మాజీ ఎంపీపీ పద్మజగన్‌రెడ్డి రూ.51 వేలు విరాళంగా అందజేశారు. శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్వాహకులకు విరాళం అందజేశారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠ



పోచారం: అన్నోజిగూడలోని శ్రీగాయత్రీమాత ఆలయంలో శనివారం ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మాధవానంద సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో యంత్ర ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించి, బలిహరణ, పూర్ణాహుతి, మహదాశీర్వచనం, ఋత్విక్ సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు.

కొత్త జిల్లాల ఏర్పాటుతోనే సుపరిపాలన



- మంత్రి మల్లారెడ్డి

సాక్షి, మేడ్చల్, జిల్లా: నూతనంగా జిల్లాలు ఏర్పడిన తర్వాతనే ప్రజలకు మంచి పాలన అందుతోందని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా శనివారం కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలకు జవాబుదారీగా ఉంటూ అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించేందుకు అయా శాఖలను పునర్వ్యవస్థీకరించి, సిబ్బందితో పాటు అధికారాలు, అవసరమైన నిధులు అందజేస్తూ బలోపేతం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. 2016 అక్టోబర్ 11న నూతన జిల్లాగా ఏర్పాటు చేశారని అప్పటి నుంచి అన్ని రంగాల్లో రాష్ట్రంలో మేడ్చల్ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ దత్తత గ్రామాలలో రూ.69 కోట్లతో అభివృద్ధి చేశామని, ఇది ఎంతో ఆనందకరమైన విషయమని మల్లారెడ్డి తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి,జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జడ్పి సీఈఓ,దేవా సహాయం పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం : మంత్రి మల్లారెడ్డి



పంచాయతీభవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

కీసర: బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ గ్రామాలభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం కరీంగూడ గ్రామంలో కొత్తగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలు బాగుపడితే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్తుందని నమ్మి గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ శరత్‌చంద్రారెడ్డి, వైస్_చైర్మెన్ బెస్తవెంకటేష్, ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయించిన ట్రాఫిక్ పోలీసులు

మేడ్చల్: గుంతలు ఏర్పడి వాహనదారులకు రోడ్డు ఇబ్బందిగా మారడంతో ఆ రోడ్డులోని గుంతలను మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు మరమ్మత్తులు చేయించారు. మేడ్చల్-శామీర్‌పేట్ రోడ్డులో చెక్ పోస్ట్ వద్ద, టి జంక్షన్ వద్ద గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందులు రావడంతో ట్రాఫిక్ సీఐ నర్సింహ్మారెడ్డి తన బృందంతో కలిసి మరమ్మత్తులు చేయించారు. దాతల సహకారంతో బీటీ తెప్పించి గుంతలలో వెయించి మరమ్మత్తులు చేశారు. దాతల సహకారంతో రోడ్లకు మరమ్మత్తులు చేయిస్తున్నట్లు సీఐ తెలిపారు.



రోడ్డుపై గుంతలలో బీటీ వేయించిన ట్రాఫిక్ పోలీసులు

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

కీసర: మేడ్చల్ నియోజకవర్గంలో యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు సీఎంఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్‌పోటీలు నిర్వహిస్తున్నామని మంత్రి మల్లారెడ్డి అన్నారు. శనివారం రాంపల్లిదాయర లోని త్యాగి క్రికెట్‌స్టేడియంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు ముగిశాయి. విజేతగా నిలిచిన కీసర టీమ్‌కు రూ 50 వేల నగదు, కప్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు చామ కూరభద్రారెడ్డి, పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

భక్తిశ్రద్ధలతో పూజలు



కీసర: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజయిసాయిగార్డెన్‌లో శ్రీ త్రిమూర్త్యాత్మక శ్రీరామాలయం దేవాయలంలో పుష్కర మహాకుంభాభిషేకం పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారంసాయంత్రం నిర్వహించిన పూజకార్యక్రమంలో మాధవానంద సరస్వతి స్వామి పాల్గొన్నారు. సాయంత్రం కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని కాలనీలలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని మల్కాజిగిరి శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం అల్వాల్ డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్, భారతినగర్ లలో ఆయన స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పై కాలనీల నుండి ప్రవహించే వర్షపునీరు, మురుగు నీరు శ్రీనివాసనగర్ కలనీ నుండి బయిటి వెళ్ళక చెరువుగా తయారై రాకపోకలు సాగించే వారికి ఇబ్బంది కలిగిస్తుందని, అదే కాలనీలో ప్రైవేటు పాఠశాల ఉండడం వల్ల విద్యార్థులకు అసౌకర్యంగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని కాలనీ వాసులు ఎమ్మెల్యే, కార్పొరేటర్‌కు తెలిపారు. రెండు మ్యాన్‌హోల్స్ ఉండి కూడా మురుగునీరు బయిటికి వెళ్ళక, బాక్స్ డ్రైన్ ఆవశ్యకత ఉందని తెలిపారు. భారతినగర్‌లో కూడా డ్రైనేజీ, అంతర్గత రోడ్లు ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి త్వరలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిఈ. ప్రశాంతి, విజయరామారావు, సుదీర్ కాలనీ వాసులు మధుసూదన్‌రెడ్డి, హరినాథ్‌రావు, వైకుంఠవాస, నరేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, దమాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

శామీర్‌పేట్: మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, తూంకుంట మున్సిపాలిటీకి చెందిన నాయకులు రాంచందర్‌యాదవ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేశారు. మంత్రి మల్లారెడ్డి వైఖరితోనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం తూంకుంటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మల్లారెడ్డిపై తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తూ తన సామాజిక వర్గానికే ప్రాధాన్యత ఇస్తున్నారని రాంచందర్ యాదవ్ మండిపడ్డారు.



మాట్లాడుతున్న రాంచందర్‌యాదవ్

కొర్రెముల్‌లో ఉచిత వైద్యశిబిరం



ఉచిత వైద్యశిబిరం ప్రారంభిస్తున్న సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, ఎంపీటీసీ వినోద

ఘట్‌కేసర్: కొర్రెముల్ గ్రామంలోని కమ్యూనిటీ హాల్లో నాగోల్ సుప్రజ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామంలోని 400 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుప్రజ ఆస్పత్రి ఎండీ విజయ్‌కుమార్‌గౌడ్, జీఎంలు విక్రమ్ గౌడ్, ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

జవహర్‌నగర్ ఆర్ఐకు బెదిరింపులు

జవహర్‌నగర్: ఆర్ఐను ఫోన్‌లో బెదిరిస్తూ బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. జవహర్‌నగర్ పోలీసులు తెలిపిన మేరకు.. సాయికుమార్ అనే వ్యక్తి తాను ఇల్లు కట్టుకుంటానంటే కట్టుకోనివ్వవా.. అంటూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్‌కు పలుమార్లు ఫోన్ చేసి బెదిరించ సాగాడు. దీంతో ఆర్ఐ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కడుపునొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య

పోచారం: కడుపునొప్పి తట్టుకోలేక ఓ మహిళ ఫినాయిల్ తాగి ఆత్మహత్య చేసుకుంది. పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ సీఐ వి.అశోరెడ్డి తెలిపిన మేరకు.. అన్నోజిగూడలోని రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన సోమని జయమ్మ (55) పదేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతోంది. బాధ భరించలేక శుక్రవారం ఫినాయిల్ తాగింది.బయటకు వెళ్లిన కుమారుడు రమేష్ ఇంటికి వచ్చేటప్పటికి తల్లి కింద పడిపోయి ఉంది. వెంటనే ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అదేరోజు రాత్రి 11 గంటలకు గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారని వైద్యులు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మనోహరాబాద్(తూప్రాన్): రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఎస్ఐ సందీప్‌రెడ్డి తెలిపిన మేరకు.. మేడ్చల్ మండలం దుండిగల్ గ్రామానికి చెందిన టి జయమ్మ(50) మనోహరాబాద్ మండలం రంగాయపల్లిలోని బంధువుల ఇంటికి వెళుతున్న క్రమంలో దండుపల్లి వద్ద రోడ్డు దాటుతుండగా ఆయిల్ ట్యాంకర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆమె అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వేర్వేరుచోట్ల ఇద్దరు అదృశ్యం



విజయ్‌కుమార్ (ఫైల్)

జవహర్‌నగర్: వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. జవహర్‌నగర్ బజరంగ్‌నగర్ కాలనీలో నివసించే గద్దె విజయ్‌కుమార్ (42) రెండు నెలలుగా పనికి వెళ్లడంలేదు. దీంతో కుటుంబంలో గొడవలు చోటుచేసుకున్నాయి. శుక్రవారం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు తెలిసిన చోట వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



షేక్ ఖాసీం (ఫైల్)

మరో ఘటనలో...

జవహర్‌నగర్ సుక్కమ్మకుంటలో షేక్ ఖాసీం (27) కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఈ నెల 3న పనికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. వెతికినా లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర కీలకం

జవహర్‌నగర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలో ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర కీలకమైందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఉద్యోగులను సత్కరిస్తున్న మేయర్ కావ్య, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కమిషనర్ రామలింగం

సాంకేతిక రంగంలో మహిళలు సత్తా చాటాలి



విద్యార్థినిక బహుమతులు ప్రదానం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వీసీ కట్టా నర్సింహారెడ్డి

మేడ్చల్ రూరల్: ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థను దేశం చూపుతోందని, విదేశాల్లో సైతం కీలకమైన పదవుల్లో భారతీయులే ఉన్నారని మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాల 12వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో శనివారం జేఎన్‌టీయూహెచ్ వీసీ కట్టా నర్సింహారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా గ్రాడ్యుయేట్‌లుగా బయటి ప్రపంచంలోకి అడుగుపెడుతున్న వారు ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధించాలన్నారు. తాను పాలమ్మిన స్థాయి నుండి మంత్రి స్థాయి వరకు ఎదిగిన తీరును వివరించారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చన్నారు. ప్రస్తుతం స్టార్ హీరోల కంటే ఎక్కువ క్రేజ్ తనకు ఉందన్నారు. జేఎన్‌టీయూహెచ్ వీసీ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్‌లను దేశానికి బాధ్యతాయుమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతో అభ్యసనం నిరంతర ప్రక్రియ అని సూచించారు. కార్యక్రమ ప్రారంభోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నృసింహస్వామిసేవలో ఏపీ మానవ హక్కుల కమిషన్ సభ్యులు



కీసర: ఏపీ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యుడు సుబ్రమణ్యం శనివారం చీర్యాల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామిని కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయవేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు స్వామివారి ఆశీర్వచనంతోపాటు, మహాప్రసాదంను అందజేసారు. ఆలయ చైర్మెన్ మల్లారపులక్ష్మీనారాయణ , ధర్మకర్త శ్రీహరిగౌడ్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో ప్రజలకు సుపరిపాలన



సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ దీపికరెడ్డి

మేడ్చల్: 10 ఎళ్ళ తెలంగాణలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిందని మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవంలో ఆమె ప్రసంగించారు. పదేళ్లలో రాష్ట్రం దేశంలోని మిగతా రాష్ట్రాలకంటే అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రమేష్, కమిషనర్ త్రిలేశ్వర్ రావు, కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు.

సిబ్బందికి సత్కారం



పోచారం: రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం పోచారం మున్సిపల్ ఆఫీస్‌లో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో పాటు కౌన్సిలర్లను చైర్మన్ కొండల్‌రెడ్డి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తోందన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సురేష్‌తో పాటలు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.